

4

## రైతుకు నిండుగా పంట పండితే మాకు కడుపు నిండినంత సంతోషం అవుతుంది

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**


జాతీయ తెలుగు దినపత్రిక




# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 28-6-2025 పేజీలు : 5

# ఉత్కంఠకు తెర

**- వార్డుల పునర్విభజన తుదిజాబితా విడుదల - 66 డివిజన్లకు హద్దులతో ఏర్పాటు**

కరీంనగర్ టౌన్, జూన్ 27 : కరీంనగర్ నగరపాలక సంస్థలో ఇటీవల విలీనమైన కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మల్కాపూర్, చింతకుంట, గోపాల్‌పూర్, దుర్శేడ్, బొమ్మకల్ గ్రామా లను కలిపి 66 డివిజన్లుగా వార్డుల పునర్విభజన చేస్తూ హద్దులతో కూడిన తుది జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి డివిజన్ ఆరెపల్లి, 66 చివరి డివిజన్‌గా ప్రధాన కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం సీడీఎంఏ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. నగరపాలక సంస్థలో శివారు గ్రామాలను విలీనం చేయడంతో ప్రస్తుతమున్న 60 డివిజన్లను 66 డివిజన్లు చేసిన ప్రభుత్వం ఈ నెల మొదటి వారంలో వార్డుల పునర్విభజనకు నోటిఫికేషన్ జారీ చేసింది. 66 డివిజన్లతో కూడిన ముసాయిదా జాబితాను అధికారులు తయారు చేయగా ఆ జాబితా పూర్తిగా తప్పుల తడకగా, నిబంధనలకు విరుద్ధంగా తయారు చేశారని దీంతో ఇటు ప్రజలకు, అటు పరిపాలనాపరంగా ఉద్యోగులకు ఇబ్బందులు కలుగుతాయని అధికార, ప్రతిపక్ష పార్టీలతోపాటు చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేశారు. 246 మంది ముసాయిదా జాబితాలోని డివిజన్లలో తప్పులు దొర్లాయని, వాటిని సవరించి తుది జాబితాను విడుదల చేయాలంటూ అర్జీలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో కుమ్మక్కై డివిజన్ల పునర్విభజన చేయించిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించగా, బీజేపీ కూడా ఎంఐఎంకు లబ్ధి చేకూర్చేందుకు కాంగ్రెస్ నిబంధనలకు విరుద్ధంగా వార్డుల పునర్విభజనకు సహకరించిందని విమర్శించింది.

---



# సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జూన్-27:**
సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత విద్యా శాఖ అధికారులు, సి.ఆర్.పిలతో విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణ పై సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్ మెంట్ పారదర్శకంగా జరగాలని ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని, ఉన్నత పాఠశాలలో అన్ని సబ్జెక్టుల టీచర్లు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా పెరిగిన విద్యార్థుల సంఖ్య అనుగుణంగా అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సి.ఆర్.పి). నిబంధనల ప్రకారం వారి విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి.ఆర్.పి మూమెంట్ రిజిస్టర్, టూర్ డైరీ మేయింటేన్ చేయాలని అన్నారు. సి.ఆర్.పి లు ఇక నుంచి ప్రతి నెలా అడ్వాన్స్ టూర్ డైరీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కాంప్లెక్స్ పరిధిలో ఏదైనా ఒక పాఠశాలలో ప్రేయర్ టైంలో పాల్గొన్నాలని అన్నారు. యూ.డి.ఐ.డి లలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఎటువంటి తప్పుడు సమాచారం ఉండకుండా ఎప్పటికప్పుడు వివరాలను 24 గంటల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సి.ఆర్.పి లను ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సి.ఆర్.పి లు సంబంధిత ఏ.ఈ లను ఫాలో అప్ చేస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు 3 రోజుల కంటే వరుసగా హాజరు కాని విద్యార్థుల జాబితా పాఠశాలల నుంచి తీసుకుంటూ, వారి తల్లి తండ్రులను ఫాలో అప్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమయం చేస్తూ పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో కనీసం 60 శాతం కంటే అధికంగా పేరెంట్స్ హజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రభు తో పాఠశాలల్లోని విద్యార్థులకు ఎక్కడైనా పాఠ్యాంశాలు ఏకరూప దుస్తులు లోటు ఉంటే ఆ జాబితా అందించాలని అన్నారు. వారానికి ఒక రోజు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించాలని అన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న భవిత కేంద్రాలను సైతం సి.ఆర్.పి లు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జి.సి.డి.ఓ కవిత, ఎస్.ఓ మల్లేష్, పీ.ఎం. షేక్ , సంబంధిత అధికారులు,పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

**- 9రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసా నిధులు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది**

**- కేవలం కొడిమ్యాల మండలంలో సుమారు12వేల మంది రైతులకు 13కోట్ల రైతు భరోసా నిధులు**

**- రైతు భరోసా విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**కొడిమ్యాల,జూన్ 27,(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని,తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్ల నిధులు జమ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి బస్టాండ్ నుండి అంగడి బజార్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9 రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసానిచ్చి రైతన్నకు,వ్యవసాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.కేవలం కొడిమ్యాల మండలంలోనే సుమారుగా 12వేల మంది రైతులకు సుమారుగా 13కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమచేయడం జరిగిందని పేర్కొన్నారు.25లక్షల రైతాంగానికి 21వేల కోట్ల రుణమాఫీ చేసిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగానికి లక్ష కోట్లకు పైగా ఖర్చు పెట్టిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.గతంలో పాలించిన బీఆర్ఎస్ 8లక్షల కోట్లు అప్పు చేసినప్పటికి ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగిపోవద్దనే ఉద్దేశ్యంతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత కరెంటు,సన్న రకం వడ్లకు 500బోనస్ కల్పించిందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా60వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని,ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలను పూర్తి స్థాయిలో భర్తీ చేస్తామన్నారు.రానున్న రోజుల్లో ఎన్నికల్లో వాగ్దానం చేసిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి అమలు చేసి రాబోయే ఎన్నికల్లో ప్రజల మద్దతు కోరుతామని తెలిపారు.రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందని పేర్కొన్నారు.ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,చొప్పదండి ఏయంసి చైర్మన్ కొత్తూరి మహేష్,ఏయంసి డైరెక్టర్ బర్ల లింగయ్య,నాయకులు చిలివేరి నారాయణ,ముత్యం శంకర్,గాజుల అజయ్,గోల్కొండ రాజు,గాజుల శంకర్,తాళ్లపెల్లి అంజయ్య,కమలాకర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి,అంతడుపుల జలెందర్,చిర్ర చింటూ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతంపై ఎందుకీ నిర్లక్ష్యం

**-3వ డివిజన్ లో రోడ్లు ఇలా.. నడిచేది ఎలా**

**-కాళ్ళు, చేతులు విరుగుతున్నా పట్టించుకున్న నాథుడు లేడు**



**ఎన్టీపీసీ,(ప్రజా జ్యోతి), జూన్ 27:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ అధ్వానంగా మారిందని అన్నపూర్ణ కాలనీకి చెందిన గోలివాడ చంద్రకళ ఆరోపించారు. ఎన్టీపీసీ ప్రభావిత ప్రాంతమైన ఈ డివిజన్ పై అటు మున్సిపల్ కార్పొరేషన్, ఇటు ఎన్టీపీసీ అధికారులు అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వర్షానికే రోడ్లు చిత్తడవుతున్నాయని, ఏ రోడ్డు చూసినా గుంతలుపడి బురదమయంతో ఉన్న ప్రమాదకరంగా, కనీసం నడవలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే చాలామంది ఈ రోడ్లపై అదుపుతప్పి కిందపడడంతో కాళ్ళు, చేతులు విరిగి ఆస్పత్రిపాలయ్యారని తెలిపారు. దుర్గయ్యపల్లి, బుచ్చయ్యపల్లి రెండు గ్రామాలను కలిపి అన్నపూర్ణ కాలనీ అని పేరు పెట్టారు. ఎన్టీపీసీ కంపెనీకి మా ఇండ్లు, భూములను అప్పగిస్తే... మాకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇలా నరకం చూపిస్తున్నారని గోలివాడ చంద్రకళ ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కు క్రమం తప్పకుండా ఇంటిపనులు కడుతున్న మాకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రమాదాలకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు స్పందించి తమ డివిజన్ అభివృద్ధికి చొరవ తీసుకోవాలని కోరారు. ఒక్కసారి అధికారులతో కలిసి అన్నపూర్ణ కాలనీలో ఎమ్మెల్యే గారు స్వయంగా పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్, ఎన్టీపీసీ జీఎం కూడా తమ డివిజన్ లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని చంద్రకళ డిమాండ్ చేశారు.



## పిఎం పోషన్ లను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**జగిత్యాల టౌన్, జూన్ 27,ప్రజాజ్యోతి:**"పీఎం పోషణ్ "తనిఖీ చేసిన డిఈఓ కె. రాము జిల్లాలోని పిఎం పోషణ్ అమలు గూర్చి అధికారులు అన్ని పాఠశాలలో తనిఖీ చేయవలసిందనే జిల్లా కలెక్టర్ సూచనల ప్రకారం శుక్రవారం రోజున జగిత్యాల కేంద్రంలోని బీసీ బాలికల కళాశాల హాస్టల్ నందు జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము సందర్శించి అక్కడ ఉన్నటువంటి వంటగదిని ,వంట సరుకులు స్టోర్ రూం ను, వంట సరుకుల నాణ్యతను, విద్యార్థులు భోజనం చేసే హాలును పరిశీలించారు .వంట నిర్వాహకులకు పలు ప్రశ్నలు వేసి వంట సరుకుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తగు జాగ్రత్తలు వహించాలని, ఒకవేళ సరుకులు నాణ్యత లేనట్టు అయితే వాటిని ఉపయోగించవద్దని తెలిపారు. నూతన మెనూ ప్రకారమే భోజనం నిర్వహిస్తున్నారా లేదా అని విద్యార్థులను , నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు .భోజన సమయంలో విద్యార్థులచే కలిసి కూర్చుని భోజనం చేసి నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ గదులు ,చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్త వహించాలని సూచించారు.

## సూర్య దేవాలయం లో ఘనంగా కుంకుమ పూజలు



**జగిత్యాల టౌన్, జూన్27, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువైన వున్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం 2025 జూన్ 27, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, విదియ పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడిబియ్య%శ్రీ%సమర్పించారు తదుపరి కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ లో ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి శు క్రవారం అమ్మవారి ప్రసాదంగా మాతలకు సమర్పించబడతాయని తెలిపారు భక్తులు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, అర్చకులు,చిలుకముక్కు నాగరాజు, , మహిళా సమితి సభ్యులు జయశ్రీ, అన్నపూర్ణ 'తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు



**బీర్ పూర్, జూన్ 27, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పారిశుధ్య కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం పిలుపునిచ్చిన సందర్భంగా, గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించకపోవడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం బహిరంగ సభకు తరలి వెళ్తున్న జీపీ కార్మికులను బీర్ పూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం గత కొన్ని నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, తమ సమస్యల సాధన కోసం హైదరాబాద్ తరలి వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం తగదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు బేతి లచ్చన్న , ఎం.డి నదీమ్, పుదూరి గంగాధర్, మంద రమేష్, గొర్ల గోపాల్, నర్సయ్య, వికాస్ తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు




**హుజురాబాద్, జూన్ 27, ప్రజా జ్యోతి :**
మత్తు పదార్థాలకు యువత బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని సందర్భంగా పట్టణంలో కూరపాటి హాస్పటల్, ఐఎంఏ జమ్మికుంట ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పదార్థాలనుండి దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు జీవితాన్ని నాశనం చేస్తాయని పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని పాడు చేయడమే కాకుండా కుటుంబలను కూల్చేస్తాయని అన్నారు. మత్తు పదార్థాలవాడకాన్ని వ్యతిరేకం గా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాల ద్వారా జరిగే నష్టాలను ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా అవగాహన కల్పించాలని ఆయన కోరారు. మత్తు పదార్థాల రవాణా కూడా పూర్తిగా అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు సుధాకర్, రామలింగారెడ్డి, విద్యాసాగర్, సురేష్, శ్రీకాంత్ రెడ్డి సామాజిక వేత్తలు, కూరపాటి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు



**ముత్తారం జూన్ ,27 (ప్రజా జ్యోతి):**
మండలం సీతంపల్లి గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బండి శ్రీదేవి భర్త అయినా బండి రమేష్ అకాల మరణం చెందగా ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రమేష్ స్వగృహా%శీ%లో పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సీతంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

## బిఎంఎస్ అధ్యక్షులు బండారిని కలిసిన కాంట్రాక్ట్ -సూపర్వైజర్స్

**ఎన్టిపిసి ,(ప్రజా జ్యోతి) జూన్ 27:** బి.ఎం.ఎస్ అధ్యక్షులుగా నూతన బాధ్యతలు చేపట్టిన బండారి కనకయ్యనుశుక్రవారం ఎన్టీపీసీలో స్టేజ్ వన్ హౌస్ కీపింగ్ వర్కర్స్ సూపర్వైజర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు




తినిపించారు. అనంతరం మాట్లాడుతూ బండారు కనకయ్య బిఎంఎస్ అధ్యక్షులుగా ఎంపిక రావడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ఉంటూ ఉన్నత పదవులు చేపట్టి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆకాంక్షించారు.

## కేడిసిసి బ్యాంక్ మేనేజర్ మాధవి సేవలు అభినందనీయం

### వీడ్కోలు సమావేశంలో కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్.



**జమ్మికుంట, జూన్ 27 (ప్రజాజ్యోతి ):**
గ్రామీణ సౌభాగ్యమే మా లక్ష్యం అనే నినాదంతో కేడీసీసీ బ్యాంకు సేవలు అందిస్తున్నామని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అన్నారు. కేడీసీసీ జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ బి మాధవి జమ్మికుంట నుండి సైదాపూర్ కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ గా మాధవి అందించిన సేవలు అద్భుతం అని తాను ఎక్కడ పని చేసిన అక్కడ బ్యాంకు లావాదేవీలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ అటు ప్రజలకు ఇటు బ్యాంకు యజమాన్యానికి మంచి పేరు తీసుకువచ్చిందని వారు కొనియాడారు. 2021 లో జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు 90 కోట్ల రూపాయల టర్నోవర్ ఉండగా సుమారు మూడున్నర సంవత్సరాల కాలంలో 140 కోట్లకు బ్యాంకు టర్నవర్ ను పెంచి బ్యాంకును అభివృద్ధి పథంలో నడిపించారని రమేష్ పేర్కొన్నారు. బ్యాంకు అభివృద్ధి విషయంలో మాధవి చేసిన సేవలు అభినందనీయమని ఆమెకు సహకరించిన సిబ్బందికి ప్యాక్స్ చైర్మన్ లకు సీఈఓ లకు రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు ఉద్యోగం అంటే కత్తి మీద సాము లాంటిదని అలాంటిది కేడీసీసీ బ్యాంకు మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించి సమర్థవంతంగా తన విధి నిర్వహణను సాటి ఉద్యోగులను జాగ్రత్తగా కాపాడుకున్న ఘనత ఆమెకే దక్కుతుందని వారు అన్నారు. ఇక్కడ నుండి బదిలీపై సైదాపూర్ కు వెళ్లినప్పటికీ ఇదే ఉత్సాహంతో అక్కడ కూడా బ్యాంకును అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని ఆమెకు సూచించారు. అంతరం ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

**కష్టమర్ల అందరి సహకారం మరువలేనిది... మేనేజర్ మాధవి:**జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ గా గత మూడున్నర సంవత్సరాలాలుగా సాధ్యమైనంత వరకు సేవలు అందించాలని నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని కస్టమర్లే మనకు దేవుళ్ళని వారి అట్లా మర్యాదగా ప్రవర్తిస్తే మనకు వ్యాపారం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. జమ్మికుంటకు రావడానికి మొదట భయపడ్డానని కానీ ఇప్పుడు వెళ్తుంటే బాధగా ఉందని ఆమె అన్నారు. మళ్లీ అవకాశం ఉంటే జమ్మికుంట కు రావడానికి ప్రయత్నం చేస్తానని నాకు సహకరించిన ప్యాక్స్ చైర్మన్ లకు సీఈఓ లకు బ్యాంకు డైరెక్టర్లకు చైర్మన్ కొండూరు రవీందర్రావు కు సీఈఓ సత్యనారాయణ వైస్ చైర్మన్ పింగళి రమేష్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. నా మూడున్నర సంవత్సరాల ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని నా తర్వాత వచ్చే మేనేజర్ కు కూడా మీరు ఇలాగే సహాయ సహకారాలు అందించి బ్యాంకును మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ఆమె సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్ ధర్మారం పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తనుగుల చైర్మన్ వెంకటేశ్వరరావు తోపాటు డైరెక్టర్లు బ్యాంకు సిబ్బంది లక్ష్మణ్ రుక్సానా మహమ్మద్ లాల్ మహమ్మద్ బి రాము ఎండి రూహా ఎండి అమిత ఆదిత్య రావు ఐలయ్య సందీప్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

### మాదిగ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి



**కోనరావుపేట:జూన్.27(ప్రజాజ్యోతి):**
ఎగ్లస్ పూర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు అక్కనపెల్లి సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె కు భూమి పూజ నిర్వహించారు. ఈ క్రమానికి ముఖ్య అతిథిలుగ యెలగందుల బిక్షపతి మాదిగ జిల్లా కన్వీనర్,కొమ్ము రాజశేఖర్ మాదిగ మండల అధ్యక్షులు హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరించాలని అన్నారు 30 ఏళ్ల ఉద్యమ ప్రస్తావనం గ్రామంలో ఇంటికి ఎంఆర్పిఎస్ ఉద్యమ ఫలితం దక్కిందని దాని కనుగుణంగానే ఆరోగ్యశ్రీ కార్డు తెల్ల రేషన్ కార్డ్ వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ తెలంగాణ అమరుల కడుపుకోత మహాసభ తో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కాపాడుకోవడం మహిళలపై అత్యాచారాలను అరికట్టి ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ను ఏర్పాటు చేయడం ఎన్నో కార్యక్రమాలు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ద్వారా సమాజానికి అందినయాని గ్రామంలో ఉన్న అన్ని కుల సంఘాలను రాజకీయ నాయకులు మహిళా సంఘాలను పాల్గొని ఒక పండగ వాతావరణం లగ జూలై 7 నా జరుపుకోవాలని పిలుపునిచారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచులు దండు ఐలయ్య పిట్టల లచ్చయ్య పసుల పోశయ్య మాజీ ఉపసర్పంచులు, చక్రాల నరసయ్య గుంటి మల్లయ్య ,చక్రాల మధు, రాజూరి వెంకటేష్ , గ్రామ శాఖ ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కుల బాంధవులు,తాండ్ర ప్రతాప్ మాదిగ, మంగలి నరసయ్య మాదిగ,గస్కంటి రాములు మాదిగ,దప్పుల లచ్చయ్య మాదిగ,మంగలి రమేష్ మాదిగ,పసుల జాను మాదిగ, పసల పోషయ్య మాదిగ,తాండ్ర కొండయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యు ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు బాలే శివప్రసాద్‌కు ఘన సన్మానం

### ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు కూసస‌తీష్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 27:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఉషన్న పల్లె గ్రామానికి చెందిన బాలే శివ ప్రసాద్ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన జర్నలిస్టు యూనియన్ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈయనను ఈద జనసేన జిల్లా అధ్యక్షుడు పూస సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు అనుముల రాజిరెడ్డి ఆవుల తిరుపతి మూసుకు కొండల్ ఆవుల రామన్న మంద తిరుపతి ఆవుల సాయి ముసుకు రామన్న మేడిద వేణు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు



కోనరావుపేట:జూన్.27(ప్రజా జ్యోతి): కోనరావుపేట మండలం మంగళపల్లిలో రైతులు రోడ్డు పనులను అడ్డుకున్నారు.సుద్దాల క్రాస్ రోడ్డు నుండి మంగళపల్లి వరకు చేపట్టిన తారు రోడ్డు పనుల్లో భాగంగా చేపట్టిన కల్వర్టు పనులను మంగళపల్లి రైతులు అడ్డుకున్నారు.సుద్దాల, మంగళపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు ను తొలగించి గతంలో కంటే భారీగా లోతులో భారీ పైపులను వేయడం వల్ల తమ పంట పొలాలు కొట్టుకుపోతాయని రైతులు వాపోయారు.గతంలో ఉన్న కల్వర్టు వల్ల భారీ వర్షాలతో తమ పంటలు నష్టపోయామని మరింత లోతులో భారీ పైపులను వేయడం వల్ల తమ పంటలు చేతికి రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న కల్వర్టు మాదిరిగా నిర్మిస్తే వర్షాకాలంలో వరద నీరు మంగళపల్లి బతుకమ్మ కుంట నుండి మారుపాక చెరువులోకి వెళ్తాయని అన్నారు. అలా కాకుండా కాంట్రాక్టర్ కల్వర్టు పనులతో సుమారు 40 ఎకరాల్లో పంటలు నీళ్లలో కొట్టుకపోతాయని రైతులు వాపోయారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి రైతులకు నష్టం జరగకుండా కల్వర్టు పనులను చేపట్టాలని కోరారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో నేడు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం



జమ్మికుంట, జూన్ 27 (ప్రజాజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వికాస తరంగిణి వారు చిన్నపిల్లలకు స్వర్ణమృత ప్రాసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక పట్టణంలో తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచితంగా ఆరు నెలల వయస్సు ఉన్న పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు నేడు ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకొని మీ పిల్లలను దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు బంధువులు వినియోగించుకోవాలని వారు సూచించారు. ఏమైనా సమాచారం కొరకు ఎదులాపురం వెంకటేష్, సమ్మయ్య వారి సెల్ నెంబర్ 7893426429,9959974129 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## రోడ్డురోలర్‌తో 243 బైక్ సైలెన్సర్లు ధ్వంసం



కరీంనగర్ క్రైం,జూన్ 27,ప్రజాజ్యోతి:ప్రజలను రణ గొణ ధ్వనులతో ఇబ్బందులకు గురిచేస్తున్న బైక్ సైలెన్సర్లపై కరీంనగర్ పోలీసులు ఉక్కు పాదం మోపారు,మోటార్ సైకిల్ సైలెన్సర్‌లను మార్చి అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్‌లను బిగించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి శుక్రవారం పోలీస్ కమీషనర్ సమక్షంలో రోడ్డు రోలర్ తో 243 సైలెన్సర్‌లను ధ్వంసం చేశారు,అనంతరం కమీషనర్ గౌస్ ఆలం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు చేసే విధానం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వాహనాలను సురక్షిత కస్టడీలోకి తీసుకోవడం, కోర్టులో హాజరుపరిచి నిందితులకు జరిమానాలు, శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు.అంతేకాకుండా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గుర్తించి ఫోటోల ద్వారా ఈ-చలాన్‌లు విధించడం వంటి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ కరిముల్లాఖాన్, సిబ్బంది పాల్గొన్నారు,

# దుర్గం ప్రమీల - నగేష్ దంపతుల సేవలు అభినందనీయం

**టివిఎసి జేపిసి పెద్దపల్లి జిల్లా కో చైర్మన్, సమత సైనిక దళ్ జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్**



ఎన్టీపీసీ, (ప్రజా జ్యోతి) జూన్ 27: సమతా ఫౌండేషన్, సమత గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ దంపతుల సేవలు అభినందనీయం అని టివిఏసి జేపిసి పెద్దపల్లి జిల్లా కో చైర్మన్, సమత సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయాన్ని ఆయన ఎన్టిపిసి సమతా సైనిక దళ్ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాసేవలో భాగంగా దుర్గం ప్రమీల- నగేష్ దంపతులు సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ల ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తూ, కరోనా విపత్కర సమయంలో ఎంతోమంది నిరుపేదలకు నిత్యం నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేశారని తెలిపారు, ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుండి నిరుపేదలకు విద్యా , వైద్యం, ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు రక్తదానం, విద్యాదానం, చేయడం తమకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు . ఇటీవల వారి ఇంటినే లైబ్రరీగా మార్చి సమత లైబ్రరీని ప్రారంభించి బాలలకు జ్ఞానం పెంపొందించడం గొప్ప విషయమని అన్నారు.. ఈ ప్రాంతంలోని యువత విద్యార్థిని విద్యార్థులు పాటకు ప్రతిరోజు క్రమం తప్పకుండా లైబ్రరీకి వచ్చి పుస్తక పఠనం చేయాల్సిందిగా కోరారు. సమతా గ్రంథాలయానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, గూడూరి లవన్ కుమార్, కొత్తపల్లి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు నిండుగా పంట పండితే మాకు కడుపు నిండినంత సంతోషం అవుతుంది

**10 ఏళ్ల పాటు అధికారంలో ఉండి ఏం పని చెయ్యనోళ్లు ఎక్కువ మాట్లాడుతున్నారు**

**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం**

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 27: రైతులు వేసిన పంటలు సమృద్ధిగా పండితే మాకు కడుపు నిండినంత సంతోషంగా ఉంటుందని పదేళ్లపాటు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏం పని చేయకుండా ఎక్కువ మాట్లాడుతున్నారని ఎన్నికల ముందు ఇచ్చిన ఆమె ప్రకారం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి ఈద్లాపూర్ తదితర గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు నూతన పనులకు శంకుస్థాపన చేశారు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గురు పోశారు మంజూరు పత్రాలను అందజేశారు కారువ శ్రీరాంపూర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల కేజీ అండ్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం రోజున షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు రేషన్ కార్డు లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు ఎంపీడీవో పూర్ణచంద్రరావు ఎం పి ఓ హరిపు ఏ ఈజగదీష్ ఏవో నాగార్జున డాక్టర్ డి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంకసరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఘాజనవేన సదయ్య సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శివరామకృష్ణ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి రహీం ఖాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ మాజీ సర్పంచులు సుజాత రమేష్ మాదాసి సతీష్ శ్రీపతి మొగిలయ్య కోమల మల్లమ్మ మాజీ ఎంపీటీసీలు ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామపంచాయతీ సెక్రటరీలు వివిధ శాఖల అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.1,32,451

**మూడు నెలల ఆదాయాన్ని లెక్కించిన ఆలయ అధికారులు**



చిగురుమామిడి జూన్ 27(ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అధికారులు, ఆలయ కమిటీ సమక్షంలో శుక్రవారం మూడు నెలలకు సంబంధించిన హుండీ లెక్కించారు.ఈ సందర్భంగా హుండీ ఆదాయం 1,32,451రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్, దేవదాయ ఇన్స్పెక్టర్ పాము సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామివారిగా సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి పేరు ప్రఖ్యాతులు గడించారని చెప్పారు. శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల విజయవంతం చేసిన భక్తులకు,గ్రామస్తులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత,దేవాలయ కో ఆప్షన్ మెంబర్ శేషం నరసింహచార్యులు,ఆలయ అర్చకులు శేషం శ్రీనివాస చార్యులు,ఆలయ డైరెక్టర్లు గందె రాజయ్య,పూల లచ్చిరెడ్డి, ఎనగందుల శారద,జీల సంపత్,హుస్నాబాద్ గోమాత సేవా సమితి సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఉద్యోగ విరమణ పొందనున్న జి.యంకు ఘనమైన ఆత్మీయ సన్మానం



**రామగిరి, జూన్ 27 (ప్రజాజ్యోతి) :**
ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పొరేట్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ ఆర్.నారాయణ రావుకు రామగుండం-3 ఏరియా జి.యం నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ జి.యం కొలిపాక నాగేశ్వరరావు నేతృత్వంలో శుక్రవారం జి.యం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సన్మానం జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, నారాయణరావు సింగరేణిలో 42 సంవత్సరాలకు పైగా భూగర్భ, ఉపరితల గనుల పరిధిలో వివిధ హోదాల్లో అంకితభావంతో పని చేసి సంస్థకు మార్గదర్శకునిగా నిలిచారని ప్రశంసించారు. మైనింగ్ రంగంలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టడం ద్వారా ఉన్నతాధికారుల ప్రశంసలు పొందిన ఆయన సేవలు అందరికీ ఆదర్శమని తెలిపారు. ఆయన శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖంగా గడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎన్.సి.ఎల్ మాజీ డైరెక్టర్ కె.మోహన్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియంలు యం.రామ్మోహన్, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారులు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వరరావు, జనార్ధనరెడ్డి, చంద్రశేఖర్, బి.వి.సత్యనారాయణ, భానుప్రసాదరావు, రాజేంద్ర కుమార్,పాల్గొన్నారు.

## రామగుండంలో విధ్వంస పాలన

**బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని , జూన్ 27 (ప్రజా జ్యోతి)**
రామగుండం నియోజకవర్గంలో ప్రజా పాలన పేరుతో విధ్వంస పాలన కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపిం చారు. శు క్రవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ అధికారులు కూల్చిన షెడ్లను పరిశీలించారు. బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ సుందరీకరణ, అభివృద్ధి పేరుతో చిరు వ్యాపారుల దుకాణాలు తొలగిస వారికి జీవనోపాధి లేకుండా చేస్తున్నారని విమర్శించారు.స్థానిక ప్రధాన చౌరస్తా సమీపంలో రోడ్డు వెడల్పు,షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో షాపులను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా కల్పించిన స్థలంలో ఆ షాపుల యజమానులు వేసుకున్న షెడ్లను సోమవారం మున్సిపల్ అధికారులు కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.తమకు షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి అయ్యేవరకు 6 నెలల పాటు ఇక్కడ షాపులు వేసుకోమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి,ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ చెప్పారని వారు తెలిపారన్నారు.రూ.లక్ష వరకు ఖర్చు చేసి షెడ్లను వేసుకున్నారని,దాదాపు నెల రోజులుగా ఇక్కడ నిర్మాణ పనులు జరుగుతుంటే పట్టించుకోని మున్సిపల్ అధికారులు నిర్మాణాలు పూర్తి అయిన తర్వాత అర్ధంతరంగా షెడ్లను కూల్చడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.12మంది బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని,బాధ్యులైన మున్సిపల్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని,రామగుండంలో కూల్చివేతల పాలన ఆపాలని డిమాండ్ చేశారు.అనంతరం బాధితులతో కలిసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్,నారాయణదాసు మారుతి,జెవి రాజు కల్వచర్ల కృష్ణవేణి,ఐత శివ కుమార్,బోడ్డుపల్లి శ్రీనివాస్,అచ్చె వేణు,తోట వేణు, బొబ్బిలి సతీష్, దొమ్మేటి వాసు,సట్టు శ్రీనివాస్,బుర్ర వెంకన్న, కోడి రామకృష్ణ పాల్గొన్నారు.



# ఆసుపత్రికి వచ్చిన మంచి పేరు నిలబెట్టుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆసుపత్రి పని తీరు మరింత ఇంప్రూవ్ కావాలి**

**సాధారణ ప్రసవాల వైద్యులు ప్రోత్సహించాలి**

**ఆసుపత్రి నందు పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా నిర్వహించాలి**

**జిల్లా ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజా జ్యోతి), జూన్ -27:**
ప్రజలలో పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి మంచి పేరు వచ్చిందని, దానిని నిలబెట్టుకునెలా మన పని తీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి ప్రజా ప్రతినిధులు, ప్రజలలో మంచి పేరు వచ్చిందని, ఆసుపత్రిలో బాగా చూస్తున్నారు, మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలలో నమ్మకం కల్గుతుందని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేలా మనం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సి-సెక్షన్ ఆపరేషన్ లు అధికంగా జరుగుతున్నాయని, మొదటి కాన్పు కేసులు ఆరోగ్యం సహకరిస్తే సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రులలో లో ప్రసవాల సంఖ్య కూడా తగ్గుతుందని, మన దగ్గరే అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గైనిక్ ఓపి రెగ్యులర్ గా ఎంత వస్తుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. టిఫ్ఫా స్కానింగ్ సౌకర్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, అవసరమైన గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ లో డబ్బులు ఖర్చు చేయకుండా, ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలనువినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో గైనిక్ శాఖ కు యంత్రాంగం తరపున సంపూర్ణ మద్దతు అందిస్తామని అన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, ఒత్తిడులకు తలవంచి అనవసరపు ఆపరేషన్ చేయవద్దని, గర్భిణి స్త్రీల మొదటి నుంచి సాధారణం ప్రసవాల వైపు ప్రోత్సహించాలని, అవసరమైన వ్యాయామాలను చేయించాలని అన్నారు. ఆర్థోపెడిక్ విభాగం లో జరిగే శస్త్ర చికిత్సలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేస్తున్నామని, మంచి అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. కంటి శస్త్ర చికిత్స ప్రత్యేక విభాగం కూడా ఆసుపత్రిలో ఉందని, ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. కంటి వైద్య విభాగంలో అవసరమైన వారికి అద్దాలను సైతం అందించాలని అన్నారు. చిన్న పిల్లల వైద్య విభాగంలో అందుతున్న వైద్య సేవల గురించి చర్చించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. డయాగ్నొస్టిక్ హబ్ వద్ద శాంపిల్ తీసుకున్న తర్వాత 45 నిమిషాల నుంచి గంట లోపు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు.పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఆర్.బీ.ఎస్.కే వైద్య బృందం పిల్లల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఆసుపత్రిలో ఏదైనా విభాగంలో వైద్యుల అవసరం ఉంటే, ప్రభుత్వం నుంచి సాంక్షన్ లేకపోయినప్పటికీ నియమించాలని కలెక్టరేట్ నుంచి వేతనం చెల్లిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కడా కూడా నిర్లక్ష్యం ఉండకూడదని, జవాబుదారీతనంతో మనం పని చేయాలని, ఔట్ పేషెంట్ సమయంలో వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఔట్ పేషెంట్ సంఖ్య పెరిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో వెయిటింగ్ ఏరియా లో అవసరమైన కూర్చీలు, ఇతర వసతులు కల్పించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో 24 గంటల పాటు పేషెంట్ కేర్ సరిగ్గా ఉండేలా చూడాలని, మనం ఉన్నా లేకపోయినా ఆసుపత్రి పని తీరు మారకుండా జరిగే మంచి మార్పులను వ్యవస్థీకరణ చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో ప్రజల నుంచి సలహాలు, సూచనలు అందించేందుకు ఒక బాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్ ఫైల్ 48 గంటల్లో క్లియర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఓ. డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పోరేట్ హాస్పిటల్ సమానంగా ప్రభుత్వ ఆసుపత్రి లో మౌలిక వసతుల కల్పన పూర్తి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ల్యాబ్ వద్ద శాంపిల్ కలెక్షన్ సెంటర్ లను పెంచాలి**

**- మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్-27:**
కార్పోరేట్ హాస్పిటల్ కు కు సమానంగా ఎం.సి.హెచ్ ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న స్త్రీల వైద్యం ఓపి, ల్యాబ్, క్యాంటీన్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి ల్యాబ్ వద్ద రద్దీ అధికంగా ఉన్నందున, దీనిని తగ్గించేందుకు శాంపిల్ కలెక్షన్ సెంటర్ లను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికీ అవసరమైన 3 సీటర్(పేషెంట్లు కూర్చునే కుర్చీలు), కర్టెన్స్ , ఇతర సామాగ్రి ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామని, ఆసుపత్రి కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతుందని అన్నారు.ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని, అవసరం ఉన్న చోట ఏసీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, లోపల ఇండోర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆస్పత్రి ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని జెండా చౌరస్తా వద్ద గల (ఎం.ఆర్సి) మండల రిసోర్స్ సెంటర్ ఎంఈఓ కార్యాలయం ను పరిశీలించి సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

